# ప్రజల మధ్యే ఉన్నా.. మరో అవకాశమివ్వండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డితో కలిసి ప్రచారం



నార్కట్‌పల్లి : జువ్విగూడెంలో ప్రచారంలో మాట్లాడుతున్న చిరుమర్తి లింగయ్య పక్కన జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి నవంబర్ 17: నిత్యం ప్రజల మధ్యే ఉండే తనకు మరోసారి అవకాశమిచ్చి గెలిపించాలని బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓటర్లను కోరారు. మండలంలోని తొండల్‌వాయి, జువ్విగూడెం, నెమ్మాని గ్రామాల్లో శుక్రవారం జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ ఏర్పడేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని సీఎం కేసీఆర్ పాలనలో మరెన్నో పథకాలు అందరికీ అందుతాయని అన్నారు. కాంగ్రెస్ ఇస్తున్న మోసపూరిత గ్యారెంటీ హామీలను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. మండలంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీ మారానే తప్ప స్వలాభాల కోసం కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు మోటార్లకే పరిమితమైందని సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరింది. నార్కట్‌పల్లి పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చి దిద్దానన్నారు. విద్యార్థుల కోసం నార్కట్‌పల్లిలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయించానని, మళ్లీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

### చిరుమర్తికి ఘన స్వాగతం

మండలంలోని గ్రామాల్లో జడ్పీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఎమ్మెల్యేకు బొట్టు పెట్టి హారతులు పట్టి స్వాగతం పలికారు. గ్రామాల్లో కోలాటాలు నృత్యాలతో పటాకులు కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకులు చెరుకు సుధాకర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చింతల సోమన్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

### అభివృద్ధి నిరోధకులను ఓడించాలి : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల: ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని, అభివృద్ధి నిరోధకులకు ఓటు వేయవద్దని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి ఆయన తాళ్లవెల్లంల, వేంబావి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆ యా గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో ఈ ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తేనే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతాయని ఓటర్లకు తెలిపారు. అనంతరం జరిగిన సభలలో మాట్లాడుతూ ఐదేండ్లు ఎమ్మెల్యేగా ఉండి ఏనాడు అభివృద్ధిని పట్టించుకోని మనిషి మరో ఐదేళ్లు పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి, ప్రజల బాగుకోసం ఆలోచించని వ్యక్తి ఇప్పుడు స్వార్థంతో పార్టీ మారి మళ్లీ తనను గెలిపించాలని అడగడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. నిరంతరం కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉండే తాను ప్రతిపక్ష పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ కనీసం ఎమ్మెల్యేగా గుర్తించకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని అలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుతో నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పార్టీ మారి అభివృద్ధి కోసమే పనిచేస్తున్నానని వివరించారు. ప్రజల్లో తనకు పెరుగుతున్న ఆదరణ చూసి గెలుపు ఖాయమని భావించిన కోమటిరెడ్డి సోదరులు తనను ఓడించడానికి కుట్రలు పన్నుతున్నారని, తన అనుచరులను అక్రమ పార్టీ ఫిరాయింపులకు సిద్ధం చేస్తూ తప్పుడు రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు.

ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో మరోసారి అలజడులు లేపడానికి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి సోదరులతో కలిసి సిద్ధమయ్యాడని అలాంటి వ్యక్తికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని చిరుమర్తి పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కొలను సునీత, జడ్పీటీసీ సుంకరి ధనమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రుద్రారం భిక్షపతి, మాజీ జడ్పీటీసీ శేపూరి రవీందర్, నాయకులు పల్లపు బుద్ధుడు, కర్నాటి ఉప్పల వెంకట్ రెడ్డి, జనగాం నర్సింహ, నక్క జానయ్య, మర్ల రాంరెడ్డి, దశరథ, జలంధర్‌రెడ్డి, కూనూరు సంజయ్‌దాస్, సత్తయ్య ఉపసర్పంచు భాస్కర్‌రావు, గునగంటి యాదయ్య, ప్రసాద్ రమేశ్డ్డి పాల్గొన్నారు.



చిట్యాల: వెంబావిలో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

## బీఆర్‌ఎస్‌లో చేరిక

రామన్నపేట, నవంబర్ 17: మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు ఎండీ ఏజాస్, గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు రామిని లక్ష్మణ్, మేరు సంఘం జిల్లా నాయకులు లవణం పవన్, లవణం లక్ష్మణ్, నిధానపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నారపాక లక్ష్మణ్‌తో పాటు 80 మంది నాయకులు నార్కట్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలే నాబలం బలగం అని వారి ఆశీస్సులతో మూడోసారి విజయం సాధిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్, పట్టణాధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, బందెల రాములు, సాల్వేరు అశోక్, బడుగు రఘు, లవణం రాము, దండుగుల సమ్మయ్య, నిధానపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు వర్కాల మొగలయ్య, దయ్యాల భిక్షమయ్య, కడారి మల్లేశం, లవణం ఉపేందర్, నారపాక హరికృష్ణ, సల్ల అశోక్ పాల్గొన్నారు. అలాగే వెల్లంకి గ్రామంలో జనసేన నాయకుడు ఎడ్ల సురేందర్‌రెడ్డితో పాటు 30 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చిట్యాల: స్థానిక బాల నర్సింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కాకులారపు బొర్రారెడ్డి శుక్రవారం బీఆర్ఎ స్‌లో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే చిరుమర్తి లిం గయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు.



రామన్నపేట : మండల కేంద్రానికి చెందిన నాయకులను గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## ఎమ్మెల్యే చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

నార్కట్‌పల్లి, నవంబర్ 17 : బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అన్నారు. మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం వచ్చిన తర్వాతనే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని ప్రతి ఇంటికీ ఏదో రకంగా ఒక సంక్షేమం అందిందని అందుకోసం కృతజ్ఞతాభావంతో కారు గుర్తుకే ఓటు వేయాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్ మల్గ బాలకృష్ణ, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి ఉన్నారు.



చెర్వుగట్టులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి



నకిరేకల్: ఓగోడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ అబ్బగోని విజయలక్ష్మీశ్రీనివాస్

- నకిరేకల్ : మండలంలోని ఓగోడు గ్రామంలో ఓగోడు సర్పంచ్ అబ్బగోని విజయలక్ష్మీ శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు లోడే రమేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు చిట్టిపాక సైదులు, నాయకులు చిట్టిపాక అంజయ్య, భాషపాక సతీశ్, చిట్టిపాక రాంగోపాల్, అబ్బగోని వీరయ్య, లోడే యాదయ్య, వార్డు సభ్యులు చిట్టిపాక ఉమాశ్రీనివాస్, కోనేటి రాములు, జానయ్య పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



రామన్నపేట: సిరిపురం గ్రామంలో చిరుమర్తి లింగయ్య గెలుపుకోసం ప్రచారం చేస్తున్న సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు



కట్టంగూర్ : పిట్టంపల్లిలో చిరుమర్తి లింగయ్యకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

కట్టంగూర్, నవంబర్ 17 : నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని శుక్రవారం పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి నిర్వహించారు. పిట్టంపల్లి, కట్టంగూర్, పందనపల్లి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి చిరుమర్తి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పనస సైదులు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ జానీపాషా, ఉప సర్పంచ్ గుండమల్ల సుమలతా రామస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు చీర రవికుమార్, నాయకులు గుండమల్ల పురుషోత్తం, పల్నాటి నరేందర్‌రెడ్డి, కల్లెం బంగారి, సురిగి సత్తయ్య, బుచిరెడ్డి, లింగయ్య, గోలి నర్సింహ పాల్గొన్నారు.

### రామన్నపేటలో..

రామన్నపేట : బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారుగుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని సిరిపురం సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు గడప గడపకూ తిరుగుతూ కారుగుర్తుపై ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌రెడ్డి, పున్న వెంకటేష్, ఉపసర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కూనరు మత్తయ్య, పోలేపాక కృష్ణ, అప్పం శ్రీరాములు, దోర్నాల శ్రీరాములు, గాదె శంకరయ్య, కంకల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- ఏసీపీ మొగలయ్య

రామన్నపేట, నవంబర్ 17: ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని చౌటుప్పల్ ఏసీపీ మొగలయ్య తెలిపారు. మండలకేంద్రంలో సుభాష్ సెంటర్ నుంచి వివిధ కాలనీల్లో శుక్రవారం ప్రత్యేక పోలీస్ బలగాలతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... మండలంలోని రౌడీ షీటర్లు, పాత నేరస్తులను 80 మందిని బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పార్టీల నాయకులు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో సీఐ మోతీరాం, ఎస్ఐ ఎం లక్ష్మయ్య ఉన్నారు.